# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 60 | వరంగల్ | శుక్రవారం, 14 నవంబర్ 2025 | పేజీలు : 02



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







## అభివృద్ధి.. సంక్షేమం సర్కారుకు రెండు కళ్లు

- ములుగు అంటేనే పర్యాటక ప్రాంతంగా గుర్తింపు
- అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.
- మంత్రి ధనసరి అనసూయ సీతక్క


3 లో




## సోమేశ్వరాలయ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

- అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


2 లో




# అందరూ ఆరోగ్యంగా ఉండాలి

## జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


## ఉద్యోగులు, మీడియా ప్రతినిధులకు ఆరోగ్య శిబిరం

**పాలకుర్తి వాణి, జనగామ :**

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉద్యోగులకు, మీడియావారికి గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేసి, తాను కూడా రక్త పరీక్షలు చేసుకున్నారు. అనంతరం ఎన్ని రకాల వైద్య సేవలను అందిస్తున్నారని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నింటి కన్నా ముందు ఆరోగ్య పరిరక్షణ అనేది చాలా ముఖ్యమైనదని, కానీ ఎవరికివారు వారి వారి దైనందిక కార్యకలాపాలలో బిజీగా ఉండడం వలన కొంత మేరకు ఆరోగ్యంపైన దృష్టి పెట్టడానికి సమయం ఉండదన్నారు. క్యాంపు నందు మొత్తం 242 మంది జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్ట్, చర్మ, గ్యాస్ట్రిక్, ఆర్థోపెడిక్, కంటి మొదలగు సమస్యలపై కన్సల్టేషన్స్ చేయించుకొన్నారు. మల్లిఖార్జున రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా, ఉద్యోగులు, వన్ మేడి హబ్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆయిల్ ఫామ్ పంటపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు అయ్యేలా క్షేత్ర స్థాయిలో అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఆయిల్ పామ్ పంట విస్తరణ పైన ఉద్యన, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో కలెక్టర్ గురువారం రివ్యూ తీసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 3500 మొక్కల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1200 మొక్కలకు మంజూరు పూర్తి అయ్యిందన్నారు. అతి తొందరగా పురోగతి కనపడాలని, ప్రతి పిఎసిఎస్ నుండి 5 మంది రైతులను ఆయిల్ పామ్ సాగుకు గుర్తించాలన్నారు. ప్రతి పిఎసిఎస్ కు 100 ఎకరాల లక్ష్యమని... పిఎసిఎస్ వారు ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఆయిల్ పామ్ పంట గురించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పండించిన ఆయిల్ పామ్ గెలలు అక్టోబర్ నెల నుంచి సిద్దిపేట జిల్లా నర్మెట్టు ఫ్యాక్టరీ కి తరలించడం జరగుతుందని, ఇప్పటికే జిల్లాలో 3 కలెక్షన్ సెంటర్ లు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా కో ఆపరేటివ్ శాఖ అధికారి కోదండరాములు, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి శ్రీధర్ , ఆయిల్ ఫెడ్ జిల్లా ఇన్చార్జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.








# సోమేశ్వరాలయ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

- **అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆలయం సందర్శన**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని ప్రసిద్ధ ప్రాచీన దేవస్థానం శ్రీ సోమేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి దిశగా కీలక చర్యలు చేపడుతున్నట్లు శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి తెలిపారు. గురువారం ఆలయాన్ని అధికారులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే, అభివృద్ధి పనులను సమీక్షించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక పౌర్ణమి రోజున భక్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఆలయాన్ని మరోసారి సందర్శించా. ఆలయ ప్రాంగణంలో 5 హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేపట్టారు. అదేవిధంగా అఖండ జ్యోతి కొత్త నిర్మాణం, అఖండ జ్యోతికి వెళ్లే మార్గంలో మెట్లు ఏర్పాటు, అలాగే పంచగూళ్ల ఆలయం దగ్గర నుండి గుట్టపైకి ఘాట్ రోడ్ నిర్మాణం, కిచెన్ షెడ్ పెండింగ్ పనులను పూర్తి చేయడం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు.

# భూ నిర్వాసితులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ

**పాలకుర్తి వాణి, దేవరుప్పల:** చిన్నమాదూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 27 మంది భూ నిర్వాసితులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ చేశారు. మొత్తం భూ యజమానులకు రూ.80 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో అభివృద్ధి సాధ్యమవుతుంది. చిన్నమాదూరు గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే, దేవరుప్పుల మండలం మొత్తం విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రభుత్వం భూములు ఇచ్చిన రైతులకు న్యాయమైన పరిహారం అందించడంలో ఎప్పుడూ ముందుంటుంది. ప్రజల హక్కులను కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ రెండింటినీ సమన్వయపరచడమే మా విధానం అని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆండాళ్, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, ట్రాన్స్‌కో ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# పాలకుర్తిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొత్తం 111 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ.38 లక్షల 29 వేల స్వయంగా అందజేశారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం అంటే ఇది. సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గారి పాలనలో ప్రతి కుటుంబం భరోసా పొందేలా, అవసర సమయంలో ప్రభుత్వం చేతెత్తి నిలబడేలా చర్యలు తీసుకుంటోంది. ఈ సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు.

# సోమనాథుడు ఆద్యుడు

## అష్టావధాని కంది శంకరయ్య



**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన పాల్కురికి సోమనాథుడు తెలుగు సాహిత్యంలో ఎన్నో ప్రక్రియలకు, ప్రయోగాలకు ఆద్యుడు అన్నారు కాకతీయ పద్య కవితా వేదిక అధ్యక్షుడు, శంకరాభరణం బ్లాగ్ నిర్వాహకుడు, ప్రముఖ పద్య కవి, అష్టావధాని కంది శంకరయ్య. గురువారం పాలకుర్తికి విచ్చేసిన ఆయన స్వయంభువు సోమేశ్వర స్వామికి అభిషేకం చేసిన అనంతరం పాల్కురికి సోమనాథుని స్మృతి వనం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహు భాషా కవిత్వం వ్రాసిన తొలి కవి కూడా సోమనాథుడే అన్నారు. మహాకవి సోమనాథుని స్మృతి వనం పరిసరాలను పరిసరాలను పరిశీలించిన ఆయన నిర్వహణ మెరుగు పరిచవలసి ఉందని అభిప్రాయ పడ్డారు. శంకరయ్య వెంట కుటుంబ సభ్యులు శాంతి, శ్రీదేవి, చేరాలు, అర్చకులు దేవగిరి అనిల్ శివాచార్య, సోమనాథ కళా పీఠం ప్రతినిధులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, డాక్టర్ మార్గం లక్ష్మీనారాయణ, మేరుగు మధుసూదన్ ఉన్నారు.

# పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఫోక్స్ చట్టం పైన అవగాహన కలిగి ఉండాలని బాలల హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపకులు ఎడవెల్లి సోమయ్య అన్నారు. మండలంలోని విష్ణుర్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల సంరక్షణ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో సోమయ్య మాట్లాడుతూ.. 18 సంవత్సరాలలోపు పిల్లలకు రక్షణగా నిలిచేందుకు ఈ చట్టం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. బాలలపై జరుగుతున్న సంఘటనలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం 2018 లో ఫోక్సో చట్టము లను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సర్వం సిద్ధం

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్ కు సర్వం సిద్ధమైంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కౌంటింగ్ కోసం మొత్తం 42 టేబుల్స్ ఏర్పాటు, ఒకటో నెంబర్ పోలింగ్ బూత్ షేక్‌పేట డివిజన్ నుంచి ప్రారంభమై ఎర్రగడ్డతో ముగియనున్న కౌంటింగ్ ముగియనుంది. మొత్తం 10 రౌండ్లలో ఉప ఎన్నిక ఫలితాలు తేలనున్నాయి.



# 20 ఏళ్ల ఉత్సవాలకు సిద్ధమైన
# కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్

- వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా విద్యాలయ ప్రాంగణం
- కార్మెల్ బడి.. పచ్చదనానికి మారుపేరు








**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ విద్యాలయం 20 ఏళ్ల ఉత్సవాలకు సిద్ధమైంది. బాలల దినోత్సవం రోజున నవంబర్ 14న ఈ వేడుకను అంగరంగ వైభవంగా విద్యాలయ ప్రాంగణంలో నిర్వహిస్తోంది. కళాత్మక కార్యక్రమాలు, వివిధ ప్రోగ్రామ్ లతో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇప్పటికే ఉత్తమ విద్యాలయంగా జనగామ జిల్లాలోనే మేటి విద్యాలయ సంస్థల్లో తన పేరును సుస్థిరం తీసుకోగ.. 20 ఏళ్ల ఉత్సవాలతో మరోసారి ఈ బడి తన స్థానాన్ని మరింతగా పటిష్టంగా మార్చుకోనుంది. అంతేగాక సుశాలమైన విద్యాలయ ప్రాంగణంతోపాటు ఆకట్టుకునే రీతిలో భవనాలు, వ్యాయామ, క్రీడా స్థలాలు ఈ విద్యాలయానికి ప్రత్యేకంగా సొంతం. అలాగే ఏటేటా విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. ఒకటి నుంచి పది వరకు తరగతుల్లో ప్రత్యేక ఫలితాలు, ప్రత్యేక కార్యక్రమాలతోనే ఇది సాధ్యమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రిన్సిపల్ లిజబెత్ విద్యాలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రతి అధికారిక కార్యక్రమాన్ని లాంచనంగా నిర్వహిస్తూ.. ప్రముఖులు, మేధావులు, విద్యావేత్తలను ఆహ్వానిస్తున్నారు. ఆ కార్యక్రమాలు విద్యార్థుల మనసుకు హత్తుకుపోయే విధంగా నిర్వహిస్తూ.. ఔరా అనిపించుకుంటున్నారు. కొత్త విద్యార్థులను ప్రత్యేకమైన రీతిలో విద్యాలయంలో ఆహ్వానం పలుకుతూ తీపి పదార్థాలు అందజేస్తూ స్వాగతిస్తున్నారు. ప్రతి విద్యార్థి పై ఆమె పెట్టే శ్రద్ధ తల్లిదండ్రులు సైతం ఆకర్షితులవుతున్నారు. ఆమె ఆధ్వర్యంలోనే మరో నూతన భవనం ప్రారంభానికి సైతం సిద్ధమైంది. నూతన భవనాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.



# లైసెన్స్డ్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని వినతి



**పాలకుర్తి వాణి, జనగామ :** లైసెన్స్డ్ సర్వేయర్లకు గౌరవ వేతనం తోపాటు విధివిధానాలతో కూడిన గైడ్ లైన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ జనగామ జిల్లా లైసెన్స్డ్ సర్వేయర్లు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా ఇన్స్పెక్టర్ (సర్వే శాఖ) మన్యంకొండలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐదు నెలల పాటు శిక్షణ కల్పించిందని, అనంతరం ఉత్తీర్ణత సాధించామన్నారు. లైసెన్సులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా.. గురువారం నుంచి విధుల్లోకి రావాలని కోరగా.. 133 మంది లైసెన్స్డ్ సర్వేయర్లువిధులు నిర్వహించడానికి నిరాకరించారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా లైసెన్స్డ్ సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ వివాదాల సమస్యల పరిష్కారానికి తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగ్గ ఫలితం కావాలని, నెలవారీ గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తమకు ఉపాధి కల్పించి గౌరవ వేతనం ఇప్పించి ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా జీవోను విడుదల చేయాలని కోరారు.



## కార్మికుల హక్కులను కాలరాస్తున్న
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** కార్మికుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నయని సిఐటియు జిల్లా అధ్యక్షుడు, హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. పాలకుర్తిలో గురువారం సిఐటియు సమావేశం నిర్వహించారు. తెలంగాణ వ్యాప్తంగా ఏడు లక్షల హమాలి కార్మికులు ఉన్నారని, జిల్లాలో వేలాది మంది కార్మికులు హమాలీ పని మీద ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కానీ వారికి ఎలాంటి సౌకర్యాలు గాని, పని భద్రత లేదని, అనేక కుటుంబాలు రెక్కాడితే డొక్కాడని పరిస్థితి ఉందన్నారు. హమాలీలు మూటలు, బస్తాలు మోసి మోకాళ్లు నడుము నొప్పులతో అలాగే పని చేసే చోట దుమ్ము ధూళితో తీవ్ర అనారోగ్యంతో గురవుతున్నారన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం సర్కారుకు రెండు కళ్లు

**మంత్రి ధనసరి అనసూయ**



పాలకుర్తి వాణి, జయశంకర్ భూపాలపల్లి : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ల లాంటివని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట రామప్ప సరస్సు లో 13 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులు, జిల్లా కేంద్రంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11 తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీచైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసిశంకుస్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటుచేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐ లవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సు లో ద్వీపం అభివృద్ధి చేయటానికిన ిధులు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయడం జరుగుతుందని, సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు, శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ములుగు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో సిసి రోడ్ల ఏర్పాటుతో పాటు లింకు రోడ్ల పనులను పూర్తి చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచామని అన్నారు. వచ్చే డిసెంబర్ కాలానికి తాము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకువివరిస్తామని, ప్రజా సంక్షేమం, ప్రభుత్వ అభివృద్ధి తమకు రెండు కలలాంటిమని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ములుగు నియోజకవర్గ ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరమే విద్య, వైద్యం, అభివృద్ధి, పర్యాటక ప్రాంతం అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341